## క్లుప్తంగా

### విద్యార్థికి సన్మానం

షాబాద్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ పేర్కొన్నారు. బుధవారం షాబాద్ కేజీబీవీలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని కేజీబీవీలో 32 మంది విద్యార్థులకు 32 మంది పది ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన ఎ.అనూష ఉత్తమ జీపీఏ 9.5 సాధించి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని సన్మానించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

### కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్లలో ఎన్నికల ప్రచారంపై చర్చిస్తున్న ఎమ్మెల్యే

చేవెళ్ల: చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకునేందుకు అంతా కలిసి పనిచేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్లలో బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంపై చర్చించారు. ప్రతీ గ్రామంలో ఉన్న నాయకులు ఎక్కడికక్కడ తమ గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ మూడోసారి చేవెళ్ల గడ్డపై విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. బీసీ నాయకుడు కాసాని గెలుపు కోసం బీసీలందరూ ఏకం కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, వైస్ ఎంపీపీ శివప్రసాద్, చంద్రశేఖర్, పి.ప్రభాకర్, హన్మంత్‌రెడ్డి, చింటూ, నర్సింలు, వెంకటేశ్, కృష్ణ, మహేశ్, అంజయ్య, డీఎం చందు, గణేశ్, గిరిధర్‌రెడ్డి, జంగయ్య, రాజు, మాధవ్‌గౌడ్, వెంకటేశ్, రాజు, తదితరులు ఉన్నారు.

### కరాటేలో విద్యార్థుల సత్తా

షాద్‌నగర్: వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో షాద్‌నగర్ విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం జరిగిన పోటీల్లో షాద్‌నగర్ న్యూపవర్ కుంగ్‌ఫూ అకాడమీకి చెందిన విద్యార్థులు కటాస్ విభాగంలో షణ్ముఖప్రియ ప్రథమ, చైతన్య ద్వితీయస్థానం, రాహుల్ తృతీయ స్థానం సాధించినట్లు మాస్టర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్‌తో పాటుగా, ధ్రువపత్రాలను అందజేశారు.

### స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలి

కొందుర్గు: ప్రజలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని షాద్‌నగర్ రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న నిర్వహించే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎలాంటి భయాందోళనకు గురికకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి జరిగేలా చర్యలు తీసుకుంటామని, పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణయ్య, సక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: అనెక్స్ గ్లాస్ కంపెనీ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు




షాద్‌నగర్: సీఐటీయూ ఆధ్వర్యంలో..



కొత్తూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

# ఘనంగా మేడే వేడుకలు

కార్మికుల హక్కుల సాధనలో అమరులైన యోధులను స్మరించుకుంటూ అన్ని మండలాల్లో బుధవారం ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐ, సీపీఎం, బీఆర్‌టీయూతో పాటు పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా ఆయా సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించి ర్యాలీ చేపట్టారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. మేడే స్ఫూర్తితో పాలకవర్గాలపై పోరాడి కార్మికులు తమ హక్కులు సాధించుకోవాలని పలువురు వ్యక్తులు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




కేశంపేట: ర్యాలీలో పాల్గొన్న కార్మికులు



మొయినాబాద్: నాగిరెడ్డిగూడలో..



షాబాద్‌లో..



కొందుర్గులో..

# బీజేపీతోనే సుస్థిర పాలన

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్

షాబాద్: బీజేపీతోనే దేశంలో సుస్థిర పాలన అందుతుందని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కుతురు మహేందర్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దామర్లపల్లి, నాంధార్‌ఖాన్‌పేట్ గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి మోదీకి కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి, సునీల్, రవీందర్‌రెడ్డి, రాజు, వెంకట్‌రెడ్డి, శివరెడ్డి, నరేశ్, రాజేందర్, రాములు, శివ, రాఘవేందర్, హరికృష్ణ, ప్రకాశ్, మహేశ్ ఉన్నారు.

**స్థానిక వ్యక్తికి అవకాశం ఇవ్వాలి**

ఎన్నికల్లో ప్రజలు స్థానిక వ్యక్తికి అవకాశం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదె మహేశ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ, లింగారెడ్డిగూడ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు నవీన్, నాయకులు యాదయ్య, రామకృష్ణ ఉన్నారు.

చేవెళ్ల: కేంద్రంలో మరోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ విజయం సాధించడం ఖాయమని నాయకులు పేర్కొన్నారు. మండలంలోని అల్లవాడ, శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వివేకానందానగర్, టీచర్స్ కాలనీ, గాయత్రి కాలనీల్లో బుధవారం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి, అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.



అప్పారెడ్డిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోదీనే..**

మొయినాబాద్: గల్లీలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఢిల్లీలో మాత్రం మోదీనే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ నాయకుడు గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలుకూరులో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అంతా కరువే..

ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

కొత్తూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కరువు దాపురించిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మెండె కృష్ణయ్య అన్నారు. మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో బుధవారం ఆయన ఆధ్వర్యంలో పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయనతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆచరణ సాధ్యం కాదని తెలిసి కూడా సీఎం రేవంత్‌రెడ్డి కేవలం అధికారంలోకి రావడానికే ఆరు గ్యారంటీలను ప్రచారం చేసినట్లు ఆరోపించారు. కరోనా కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులు ఎదుర్కొన్నా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో విజయవంతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, బాలయ్య, జైపాల్, శ్రీనివాస్‌రెడ్డి, కోస్గి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



సిద్ధాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

కేశంపేట: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మండల ఇన్‌చార్జి, ఫరూఖ్‌నగర్ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అల్వాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా ఉన్న చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అదే విధంగా నిర్దవెల్లి గ్రామంలో యూత్ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

షాద్‌నగర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 14, 15 వార్డులలో చల్లా వంశీచందర్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అందె మోహన్ మాట్లాడుతూ...బీఆర్‌ఎస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారన్నారు.



నిర్దవెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

# కష్టపడి పనిచేస్తే గెలుపు ఖాయం

టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి



తిమ్మారెడ్డిగూడలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి

షాబాద్: గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్. రాంరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎట్ల ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ, వెంకమ్మగూడ, లక్ష్మరావుగూడ, తాళ్లపల్లి, నాగర్‌గూడ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం తిమ్మారెడ్డిగూడలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రతీ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. కార్యక్రమలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింహులు, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, నాయకులు ఉన్నారు.

**రంజిత్‌రెడ్డిని గెలిపించాలి**

మొయినాబాద్: ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. మండల పరిధిలోని సురంగల్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. చేవెళ్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కుమార్, వెంకట్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రంజిత్‌రెడ్డి గెలుపు తథ్యం**

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జిల్లా, మండల నాయకులు అన్నారు. మండలంలోని సింగప్పగూడ, రామన్నగూడ, పలుగుట్ట, ఎర్రోని కోటాల, మల్లారెడ్డి గూడ గ్రామాల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆగిరెడ్డి, డి.వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నర్సింలు, ప్రభాకర్, అలీ, రాంరెడ్డి, సాయిరెడ్డి, బీమయ్య, ఎర్ర మల్లేశ్, టేకుపల్లి శ్రీను, నరేందర్, తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

షాబాద్: ఎన్నికల్లో చేవెళ్లపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎండీ ఇనాయత్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అస్మత్‌పాషా, రవీందర్‌రెడ్డి, రామస్వామి, ఇబ్రహీం, రాజు, వెంకటేశ్, యాదయ్య తదితరులున్నారు.

### బీజేపీలో చేరిక

చేవెళ్ల: రాబోయే రోజుల్లో అధికారం బీజేపీదేనని మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే సమక్షంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డె రాంచంద్రయ్య బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ సిద్ధాంతాలు నచ్చి అన్ని పార్టీల నుంచి నాయకులు పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, నాగార్జున్‌రెడ్డి, శ్రీశైలం, రవిందర్, తదితరులు ఉన్నారు.

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి

మొయినాబాద్: లోక్‌సభ ఎన్నికల ప్రచారాలను మండలంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రశాంతంగా జరుపుకోవాలని మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి పలువురు నాయకులకు సూచించారు. బుధవారం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ పార్టీల అధ్యక్షులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రచారాలు నిర్వహించుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయొద్దన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

చేవెళ్ల లోక్‌సభ ఓబీసీ కన్వీనర్ ఎలిగని వెంకటేశ్‌గౌడ్

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలే ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని చేవెళ్ల లోక్‌సభ ఓబీసీ కన్వీనర్ ఎలిగని వెంకటేశ్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి అజీజ్‌నగర్ చౌరస్తాలో గల పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటేనే దేశ భవిష్యత్ బాగుంటుందని సూచించారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి తదితరులున్నారు.

**బీజేపీతోనే దేశాభివృద్ధి**

షాద్‌నగర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో పాలమూరు స్థానంలో బీజేపీ అభ్యర్థి డికె.అరుణ గెలుపు ఖాయమని నాయకుడు ఎంకనోళ్ల వెంకటేశ్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో నాయకులు డికె.అరుణకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని మోదీకి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి

మొయినాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కనకమామిడి, అప్పారెడ్డిగూడ, సజ్జన్‌పల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అభివృద్ధి పనులు, ప్రజలకు ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేయడం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీసీ ముద్దుబిడ్డ, పిలిస్తే పలికే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ప్రజలకు అందుబాటులో ఉంటాడన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్, నాయకులు రాంరెడ్డి, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, నర్సింహ్మాగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



షాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి, తదితరులు

**చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తాం**

షాబాద్: లోక్‌సభ ఎన్నికలో చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌నాయక్, చర్ల జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోడ శ్రీను, రాజేందర్, విక్రమ్, బురాన్, కృష్ణ, గోపాల్, కుమార్, నందు, తదితరులున్నారు.



మొయినాబాద్‌రూరల్: కనకమామిడిలో మాట్లాడుతున్న అనంతరెడ్డి

**కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి**

షాబాద్: కాంగ్రెస్, బీజేపీ రైతు వ్యతిరేక పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో దొంగహామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. బీజేపీ నల్లచట్టాలతో రైతులకు నష్టం కలిగిస్తోందని, కారుగుర్తుకు ఓటువేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, వెంకటేయాదవ్, సత్యం, సాయిగౌడ్, ఇమ్రాన్, ముక్రమ్‌ఖాన్, రాంచందర్, ఇబ్రహీం ఉన్నారు.